# తల్లిదండ్రులూ... జాగ్రత్త

పి. పద్మావతి



పండు వెన్నెల విరగకాస్తోంది. గగన మండలాన్ని ఆక్రమించిన శశాంకుడు దర్పంగా నవ్వుకుంటున్నాడు. పలు యోచనలతో మునిగిపోయి నిద్రరాక తదేకంగా కిటికీలోంచి బైటకు చూస్తున్న భారతి వదనం క్రమంగా ప్రసన్నమయింది. పెదవుల మీద హాసరేఖ మెరిసింది. అత్యంత ఆహ్లాదకరంగా కనిపిస్తున్న ఆ వాతావరణంలోంచి కష్టంగా దృష్టిని మళ్లించుకుంటూ టైమ్ చూసుకొన్నది. "అర్ధరాత్రి ఒంటిగంట ఐంది! ఉదయమే తొందరగా తను కాన్వెంటుకు వెళ్లేసరికి తనపని అవుతుంది" అనుకుంటూ మంచంమీద వాలింది.

మగతగా కళ్ళు మూసుకు పడుకున్న భారతి చెవులకు లీలగా ఎవరో తలుపు తట్టడం, సన్నగా "అమ్మా" అని పిలవడం వినిపించి చివాలున లేచింది.

తటపటాయిస్తూనే తలుపు తీసిన భారతి కాళ్ళని అల్లుకుపోయింది వెక్కుతూ ఓ చిన్న ఆకారం.

"రాజా!..."

సంభ్రమాశ్చర్యాలతో పిలుస్తూ వాడిని గుండెకు హత్తుకున్నది భారతి. లాలనలో మరింత దుఃఖం పొంగుకురాగా అరున్నొక్క రాగాన్ని ఎత్తుకున్నాడు రాజా.

తలుపులు గడియవేసి, "రాజా! నాకన్న తండ్రి! ఎందుకు ఏడుస్తున్నావో చెప్పు కన్నా?" అంది భారతి అనునయంగా.

వాడు వెక్కుతూనే ముద్దు ముద్దుగా ఆకలినీ, దాహమనీ చెపితే గుండె నీరయినట్లు అయింది భారతికి. వంటింట్లోకి తీసుకువెళ్లి మంచినీళ్ళు తాగించి, బిస్కెట్లూ - అరటిపండ్లూ తినిపించి వాడి ఆకలి తీరిన తరువాత తన అక్కున జేర్చుకొని నిద్రపుచ్చింది.

* * *

మర్నాడు హడావుడి పడుతూ లేచిపోయి వంట అయిందనిపించి రాజాను తయారు చేసి, "మీ ఇంటి దగ్గిర దిగవిడిచి వస్తాను" అంటే... వాడు [illegible]తుంటూ ఏడుపు లంకించుకున్నాడు. వాడిని సముదాయించి సాయంత్రం తను వచ్చేక పంపవచ్చు అనుకొని, "[illegible]" అని వాడిని ఊరుకోబెట్టి అదరాబాదరా రెండు మెతుకులు నోటా వేసుకొని పక్కింటి వాళ్ళకి రాజాను చూస్తుండమని అప్పచెప్పి కాన్వెంటుకు వెళ్ళిపోయింది భారతి.

* * *

సాయంత్రం భారతి ఇంటికి రాగానే పక్కింటి వాళ్ళు వచ్చి, రాజాను వాళ్ళమ్మగారు వచ్చి తీసుకు వెళ్ళినట్టుగా చెప్పారు.

ఉస్సురని నిట్టూర్చి, స్నానం కానిచ్చి కాఫీ తీసుకొని రామం ఇంటివైపు నడక సాగించింది భారతి.

రాజా రాత్రి తన దగ్గరకు వచ్చినందుకు ఈపాటికి తనని అనవల్సిన పరుష వాక్యాలు

డా॥ పి.వి.కె. రావ్ B. A.,
సిద్ధవిద్వాన్. వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము పొందుటకు భయపడవలసిన అవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700 — 1010

## తెలుగు పుస్తకములు

శివ ఆరాధనలు ............ రు.15
వివిధ సాధన రహస్యాలు ............ రు.10
మంచి మంచి హాస్యకథలు ............ రు. 9
దాంపత్య రహస్యాలు ............ రు.10
కామ సూత్రాలు ............ రు.10
ప్రకృతి వైద్యము (అన్నిరోగములకు) రు 16
గర్భ నిరోధ మార్గాలు (బొమ్మలతో) .. రు.10
స్వప్న వివరాలు (గూఢ అర్థాలతో) రు. 9
సంపాదన మార్గాలు (చిన్న పరిశ్రమలు) రు.10
500 రోగముల నివారణకు మందులు ... రు.30
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం
అడ్వాన్సు రు. 2. MO పంపిన వారికి VPP పంపబడును.
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లిగూడెం-1 A.P

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద ఉందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంత మాత్రము ఆలస్యం చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి అవుతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన అర్శను మూలశంక నివారణము. 108 దేశాలలో వైద్యులందరూ సిఫారసు చేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముందు శస్త్ర చికిత్స అవసరముండదు!

3627 TG


సిగ్గు పడుతూ కొనే వుండచ్చు వాళ్ళు. కాని తన నేరమేమిటో తనకు అర్థం కావడం లేదు. తనకు టీచర్ ట్రైనింగ్ అనగానే ఉద్యోగం రాలేదు. దానితో తెల్సిన వాళ్ళు ఎవరో రాగాన్ని చూపించి అతని వల్ల ఉద్యోగం దొరకడం ఖాయమన్నారు. తను వెళ్ళి రామంతో మొర పెట్టుకున్నది. అతను తన ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తుండగా రామం భార్య లక్ష్మి నాల్గవసారి కాన్పు వలన అతి నీరసించిన శరీరంతో లేవలేని స్థితిలో ఆవిడను హాస్పటల్‌లో అడ్మిట్ చేశారు. లక్ష్మికి తోడు ఎవ్వరూ హాస్పటల్లో లేరని గుంజాటన పడుతున్న సమయంలో తనకు ఖాళీ వలన నిస్సిగ్గుగా వున్నదని, లక్ష్మి దగ్గర తను వుంటానని చెప్పింది. హాస్పటల్‌కు వెళడం తరువాత లక్ష్మికి చేయూతగా వుండి తన చేతనైన విధంగా లక్ష్మికి సేవ చేసింది. లక్ష్మి పెద్ద పిల్లలను వీలయినంతలో వాళ్ళకి చదువు గట్రా చెప్పి అన్నివిషయాల్లో ఆదుకున్నది. తన సహాయాన్ని భార్యా భర్తలు వింతగానో కొనియాడారు. కాని లక్ష్మిలో మేమే ఉన్నతాధికారులమనే గర్వం హెచ్చు. దానికి తోడు కుల మతాల పట్టింపులు జాస్తి. తను క్రిస్టియన్ అని చెప్పగానే ఆవిడ ముఖం వివర్ణమయింది. ఆ తరువాత తను ఏ పని చేస్తున్నా ఆ పనిలో ఆమెకు అన్నీ అపరాధాలే గోచరించేవి. తను జాతిమీద ఏహ్య నిందా భరితమైన వాక్కులు ఆవిడ నోటివెంట వింటూ వుంటే తన మనస్సు ఛిన్నాభిన్నమయ్యేది. అప్పుడే రాజా ఆ దంపతులకి జన్మించాడు.

ఏ నాటి అనుబంధమో రాజాను తను అహర్నిశలు సాకడం జరిగింది.

ఎన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నా తనకు ఉద్యోగం గగన కుసుమం అవుతోంది. తనకు ఊరికే కూర్చోకుండా చేతినిండా పని లక్ష్మిగారి ఇంటిలో లభించడం, అదీకాక జీవన భృతికి ఏ పని అయితేనేం అని తనకు ఉద్యోగం లభించేవరకు పిల్లలకి ట్యూషన్ ఇస్తూ, రాజాను చూస్తానని రామంతో విన్నవించుకొన్నది. అప్పటి నుంచి లక్ష్మి ధర్మమా అని పిల్లలకి అవసరాలు తీరుస్తూ వాళ్ళ చదువు సంధ్యలు పట్టించుకుంటూ రాజా మీద మిక్కిలి పట్టరాని మమకారముతో వాడిని అక్కున చేరుకుంటూ ఆ ఇంటిలో ఒక సంవత్సరము పాటు వుండి పోయింది. రోజూ ఉదయమే రావటం, రాత్రి 8 గంటలకు రాజా నిద్రపోయాక తన గదికి వెళ్ళిపోవడం, ఇలా సాగింది దినచర్య.

రాజా తనని విడిచి క్షణంకూడా వుండలేడు. వాడు మొదట పిలిచింది "అమ్మా" అని తననే! తన హృదయం ఆనంద డోలిక అయింది.

తనకి నిరుద్యోగం కారణం ఒక పక్క, రాజాను వదలి వుండలేని పరిస్థితి మరో ప్రక్క. లక్ష్మి చీటికి మాటికి తనపట్ల తేలిక భావాన్ని వ్యక్తపరుస్తూ తనని గాయపరుస్తున్నా ఒక సంవత్సరం రాజాకు ఆయాగా వుండి పోయింది. ఆ తరువాత ఒక కాన్వెంటు స్కూలులో టీచర్స్ పోస్టులు ఖాళీలున్నాయంటే అప్లై చేసింది. కొద్దిదినాలలోనే తనకు టీచర్ జాబ్ రావడంతో రాజాను వదలి వుండలేక, వాడు గుక్క పెట్టి ఏడుస్తుంటే తను కళ్ళ నీళ్ళు అదుముకుంటూ అక్కడనుంచి వచ్చేసింది. అప్పటినుంచీ ప్రతి ఆదివారం లక్ష్మి ఇంటికి వెళ్ళడం, లక్ష్మి కళ్ళల్లో కనిపిస్తున్న నిరసనలను గమనించి కూడా గమనించనట్టు రాజాను ఒడిలోకి చేర్చుకుని ముద్దులాడడం మానలేదు.

హఠాత్తుగా ఒక సంఘటన జరిగింది. ఒక రోజు లక్ష్మి పిన్నత్తగారు, అంటే రామానికి పినతల్లి ఒకామె వచ్చారు. కబుర్లు, పరామర్శలు అవుతున్నాయి. ఇంతలో తను వెళ్ళింది. రాజాను యధా విధంగా ముద్దు చేస్తుంటే ఆవిడ అడిగింది. "ఈ అమ్మాయి ఎవరని." లక్ష్మి చెప్పింది. తన తల్లిదండ్రుల పేరు అడిగింది. తను చెప్పింది.

"మీ అమ్మ పూర్తి పేరు లక్ష్మీనర్సమ్మ కదూ!" అన్నది.

తను "ఔను!" అన్నది ఆశ్చర్యంగా ఆవిడవంక చూస్తూ.

"మీ అమ్మ ఊరు అదికాదూ!" అన్నది ఏదో ఊరు చెప్పి.

తను "ఔను" అన్నది.

"మీ తాతగారి పేరు వరదయ్య కదూ!" అన్నది. అప్పటికే ఆవిడ ముఖంలో

అదోరకం హేళన వసిగట్టకపోలేదు తను.

"అదీ, అలా చెప్పు"

ఆవిడ కంఠంలో హేళన మళ్ళా తిరిగ పొగింది.

"లక్ష్మీ! ఈ అమ్మాయి వాళ్ళమ్మ, మీ అమ్మకు పెద్దనాన్న కూతురు వీళ్ళమ్మ చిన్నప్పటినుంచి వాళ్ళ తాతయ్యగారి వూరులోనే ఉండేది. అప్పుడు ప్రేమించింది ఓ కులం తక్కువవాణ్ణి. అందరినీ కాదని ఇల్లు విడిచి వాడితో లేచిపోయింది. తరువాత దీనిని కనగానే వీళ్ళ నాన్న చనిపోయాడు. కొంతకాలం దీన్ని పెంచి వాళ్ళమ్మ గుటుక్కుమంది. కర్మ వీళ్ళమ్మ రామానికి మేనత్త కదూ! అంటే మా అక్కకు ఆడబిడ్డ. ఇది అటూ చెయ్యగ అత్తయ్య, మావయ్య "సరే" మన్నారు. అయితే దాని కూతురు అన్నమాట ఈ జాణ— సరేలే" అంది అదోరకంగా.

ఆవిడ చెబుతున్నది విన్న రామం సంభ్రమాశ్చర్యాలతో భారతి వంక చూడసాగాడు.

క్రమంగా లక్ష్మి ముఖం వివర్ణమైంది.

భారతి వదనం సంతోషంతో విచ్చుకున్నది. గుండె చిత్రంగా స్పందించసాగింది. "తను నివ్వరులేని అనామకురాలు కాదు. రామం తన మేనబావ. లక్ష్మి తన సోదరి. అంటే రాజా తన ముద్దుల తనయుడు. అనుకుంటూ తృప్తిగా రెట్టించిన అనురాగంతో రాజాను గుండెకు అదుముకున్నది.

"ఏదయినా ఇలాంటి వాళ్ళతో స్నేహాలు ఎవికిరావే లక్ష్మీ! అసలు ఇలాంటి నిక్రుష్టులతో మాట్లాడడం మనకు నేరమే అవుతుంది" ఆవిడ వాగ్ధోరణి ఇలా సాగుతుంటే, భారతి హృదయాన్ని నివరో పిండి పిండిచేస్తున్నంతబాధ కలిగింది. అంతవరకూ వున్న ఆనందం ఆవిడ మాటల్తో తుడిచి పెట్టుక పోయింది.

లక్ష్మి కన్నుల్లో తిరస్కారం చిందులేస్తుంటె —

"అమెను నివరు పిలిచారు అత్తయ్యా! మీ అబ్బాయిగారి దగ్గరకు ఉద్యోగం ఇప్పించమని వచ్చివేడుకుంటె, ఏదో లేనిది కదాఅని కొన్నాళ్ళు దారి చూపించి తిండి పెట్టాము. దానితో తృప్తిపడి మమ్మల్ని వదిలేస్తుందనుకున్నాము." కంఠంలో జుగుప్స ధ్వనింపజేస్తూ లక్ష్మి పలుకుతుంటే... భారతి మనస్సు వెయ్యి వెక్కలు అవుతున్నట్లున్నా వున్నది. ఉబికి వస్తున్న కన్నీటిని అదుముకుంటూ రోషంగా —

"వస్తాను," అంటూ చరచరా అక్కడనుంచి వచ్చేసింది.

'ఛీ! ఛీ! ఏం మనుష్యులు వీళ్ళు. ప్రేమే పరమార్థంగా భావించి ధైర్యంచేసి నాన్నను చర్చిలో పెళ్ళి చేసుకొన్నది అమ్మ. విశిష్టమైన సంపూర్ణ వ్యక్తిత్వంతో, ఆత్మవిశ్వాసంతో నీతిగా, నిజాయితీగా దాంపత్య బంధాన్ని నెరవేర్చి ప్రేమకు కులం మతం అడ్డు రావని ఇందుకు తమ జీవితమే తార్కాణమని నిరూపించారు. అలా తన జన్మకు కారణమయ్యారు.

> ## చిరంజీవి మిషా!
>
> ఒలింపిక్ క్రీడలు ముగిశాయి. కానీ సుప్రసిద్ధమైన ఒలింపిక్ చిహ్నం ఎలుగుబంటి మిషా మాత్రం చిరంజీవిగా మిగిలింది.
>
> మాస్కో ఇగ్రుష్కా కర్మాగారం రెండు లక్షలకు పైగా మిషా చిహ్నాలను తయారు చేసింది. మిషా చిహ్నాల కోసం డిమాండ్ అధికంగా వున్నందున యీ కర్మాగారం కనీసం యీ సంవత్సరాంతం వరకూ మిషా చిహ్నాలను ఉత్పత్తి చేస్తూనే వుంటుందని యీ కర్మాగారం ప్రకటించింది.

ఆ తరువాత తన చీకటి జీవితంలోకి శరత్ ఉదయించాడు. తను వింతగానో దూరం చెయ్యాలని ప్రయత్నించినా, తన తల్లిదండ్రుల కథ యావత్తు చెప్పి తను ఇప్పుడున్న పరిస్థితి వివరిస్తే, నవ్వి తన చేతిలో నా చేతిని బిగించి పట్టుకున్నాడు తన నిర్ణయం మారేది లేదని.

ఆ బలిష్ఠమైన చేతిలోంచి తన వంట్లోకి ప్రసరించి తన గుండెను తాకిన అనుభూతి చెప్పింది.

భారతి ఆలోచనలకి స్వస్తి చెప్పి రామం ఇంట్లోకి ప్రవేశించింది.

మేడమెట్లు దిగి వస్తున్న లక్ష్మి, భారతిని చూస్తూనే తక్కున నిలిచిపోయింది మెట్లమీద. లక్ష్మిని చూస్తూ నవ్వింది భారతి.

'రాజా రాత్రి ఒక్కడే వచ్చాడు నా దగ్గరకు. ఉదయం నేను మ్యాటలకు వెళ్ళగానే మీరు వచ్చి తీసుకు వెళ్ళారని చెప్పారు' అన్నది.

ఇంతలో లోపల ఎక్కడో వున్న రాజా భారతి మాట వింటూనే దూసుకు వచ్చాడు "అమ్మా" అంటూ.

చరచరా మెట్లు దిగివచ్చి వాడిని ఒక్క లాగు లాగింది లక్ష్మి.

"ఎవర్రా వెధవా! నీకు అమ్మ? అది నీకేమయినా మందు పెట్టిందా? ఛీ! ఛీ! సిగ్గులేని వెధవా! నోరు ముయ్యి" అంది కోపంగా.

రాజా లక్ష్మి చేతుల నుండి బలంగా విడిపించుకొని భారతి దగ్గరకు రాసాగాడు.

అంతే! ఒళ్ళు మరిచిపోయిన లక్ష్మి వాడిని రెండు అంటించి "వెధవా! నిన్ను నవమాసాలు మోసి, కని, పెంచిందా? అమ్మట, అమ్మ. ఇంకోసారి దాన్ని 'అమ్మా' అన్నావంటే నీ నాలుక చీరేస్తాను. ఒక కులం లేని దాన్ని, పైగా నీతిమాలి ఎవడితోనో లేచిపోయిన దాని కూతుర్ని నువ్వు అమ్మా... అని పిలుస్తావా?"

లక్ష్మి అరుపులకు ఇంట్లో పనివాళ్ళు, లోపల గదిలో చదువుకుంటున్న పిల్లలు, మేడమీద రామం అందరూ వచ్చేసారు.

భారతి కళ్ళలో రోషాభిమానాలు చిందులేసాయి.

"లక్ష్మిగారూ!" అన్నది కోపంగా! "మాటలు మీరకండి. రాజాను నవమాసాలు మోసి కనకపోయినా, బిడ్డకు మీ వద్ద లభించని అనురాగ, అభిమానాలు నేను అందించాను. అంతేనా! లక్ష్మిగారూ! నా కులం సంగతి, నా తల్లి గుణగణాల సంగతి నాకంటే బాగా మీ వారి శరీరంలో, మీ శరీరంలో ప్రవహిస్తున్న రక్తానికి తెలుసు. లక్ష్మిగారూ! ఇప్పటికయినా మించిపోయింది లేదు. మీ మూర్ఖత్వం వలన, అజ్ఞానం వలన, ఇద్దరు లేక ముగ్గురు చాలు అనే నినాదాన్ని లక్ష్యపెట్టకుండా నాల్గవసారి బిడ్డను కనడం చట్టరీత్యా నేరం. ప్రకృతి ప్రసాదించిన సహజ మాతృత్వ మమకారాన్ని తప్పితే తప్ప మీకు పిల్లల్ని ఎలా పెంచాలో తెలియలేదు. దానికి మీ భార్యాభర్తలు ఇరువురూ కొన్ని సుఖాలను త్యాగం చెయ్యాలని మీకు తోచలేదు. తల్లితండ్రుల కర్తవ్యాన్ని, ధర్మాన్ని విస్మరించారు. అందుకే రాజా మీలో దొరకనిదాన్ని

ౘౌశృ ప్రమోషనము - వధువిబోధము

# సెక్సు హాస్పిటల్



దురభ్యాసాలకు లోనైై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ-2.(A.P)

ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84



## తారల ఫోటోలు

ఎన్టీఆర్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, చిరంజీవి, మోహన్‌బాబు, కమలహాసన్, జయప్రద, జయసుధ, జయమాలిని, శ్రీదేవి, సుజాత, మాధవి, ప్రభ, దీప, మొదలగువారి కొత్త స్టైలు ఫోటోలు మావద్ద కలవు. కావాల్సినవారు ఫోటోకి 3 రూ. చొ. ఈ క్రింది అడ్రసుకు ఎం. ఒ. చేయాలి. ఎం. ఒ. కూపనులో ఎవరిఫోటో కావాలో రాయడం మరువకండి.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ—2.

Suvarna



తెల్లని మెరిసే పళ్ళకు, గట్టి చిగుళ్ళకు

# జెమిని పళ్ళపొడి వాడండి

New FOAM ACTION




ఉత్పత్తిదారులు: ఫోన్: 877
జెమిని కెమికల్ ప్రొడక్ట్సు
మచిలీపట్నం-521001

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్
జెమిని ఏజన్సీస్, ఫోన్: 209
రాబర్ట్సన్‌పేట, మచిలీపట్నం.1

స్టాకిస్టులు కావలెను

VIJAI



## బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
## స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

# లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ______
విలాసము: ______
______ PIN ______




కేసరి కుటీరం (ప్రైవేటు) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్


## తల్లిదండ్రులూ జాగ్రత్త!

నాలో చూచి నాకోసం అర్రులు చాస్తున్నాడు.

"లక్ష్మిగారూ! మీరు లక్షలకు అధికారులే కావచ్చు. కాని, మీ భిక్ష మీకు వశుడు కాదు. వస్తాను."

గిర్రున వెనుతిరిగి మ్రాన్పడి చూస్తున్న లక్ష్మి, రామాన్ని విడిచి పెట్టి చరచరా అక్కడి నుండి నిష్క్రమించింది భారతి.

* * *

"భారతీ! అయితే నీ నిర్ణయాన్ని మార్చుకోనంటావ్?" అన్న విద్య ప్రశ్నకు

"ఔను." అంది స్థిరంగా భారతి.

"బాగా ఆలోచించు భారతీ. స్థిరంగా నీ నిర్ణయంతో నీ భవిష్యత్తు ఆధారపడి వున్నది. శరత్‌ను కాదనుకుంటే నీ జీవితం ఏమవుతుందో? ఆలోచించు." విద్య అనునయంగా పలికింది.

"విద్యా! శరత్ - రామాను వదలకుంటే తనకు నాకు సంబంధం లేదన్నాడు. కానీ నన్ను ఆ మాత్రం అర్థం చేసుకోలేని మనిషిని, ఒక మంచి పనికి వంకు చింత మనస్సుతో నాకికి నా జీవితాన్ని ముడిపెట్టిన మనిషితో నేను సుఖపడలేను. నా దగ్గరకు వస్తున్న రామాను నేను వదులుకోను."

"విద్యా! నేను మదర్ థెరిస్సాను కాలేకపోవచ్చు. కాని అవిగో సేవిత ఆశయాలను నాకు ఉగ్గుతో రంగరించి పోశారు నా తల్లిదండ్రులు. శత విధాల నవ్యాన జయాన సాధించి ప్రసాదిస్తున్న తల్లిదండ్రులను విడనాడి, రామా నా దగ్గరకు వస్తే చట్టరీత్యా వాడిని నా వెంటకు చేర్చుకుంటాను" అంది దృఢంగా భారతి కంఠం. స్నేహితురాలు ఎంత చెబుతున్నా వినకుంటోంది భారతి.

భారతి చేస్తున్న పని మంచిదని తనకు తెలుసు. బరువుగా నిట్టూర్చింది విద్య.

* * *

సమయం సాయంకాలం నాలుగున్నర. కాన్వెంటు విడిచిపెట్టారు. వసివాడని పుష్పాలులా కిలకిల మంటూ దాసాగారు పిల్లలు.

అన్యమనస్కంగా నడుస్తున్న భారతికి, తన వెంటనే నడుస్తున్న కొలిగ్స్ మాటలు ఈ లోకంలోకి తెచ్చాయి.

"ఏమిటోయ్, భారతీదేవిగారికి అంత పరధ్యాన" అన్నది సుజాత.

"ఔనూ! శరత్‌కు, నీకు మారేజ్ అని విన్నాం. ఎప్పుడో ఆ శుభఘడియ" అంది మేరీ అల వోకగా తల వంకిస్తూ, మిగిలిన వాళ్ళ వంక భావగర్భితంగా చూస్తూ.

"భారతి చక్కగా పెళ్ళికాకుండానే తల్లి అయింది తెలుసా. అలా ఎంత మందికి లభిస్తుందే అందుకే శరత్‌గారికి నచ్చలేదోయ్ ఈ విషయం అన్నది" భార్గవి పెద్దగా నవ్వుతూ.

వాళ్ళ మాటలు తనకు ఏమీ లెక్క కానట్టు మౌనంగా, నిశ్చలంగా నడవ సాగింది భారతి నిర్లిప్తతో.

నాలుగు రోడ్లు కలిసే బిజీ సెంటర్ అది. జనప్రవాహంలో మహారద్దీగా వున్నది రోడ్డు. ఇంతలో "అమ్మా!" అనే పెద్ద కేక. దానితోపాటు బాణంలా దూసుకు వస్తున్న చిన్న ఆకారం రోడ్డు మధ్యకు రాగానే, శరవేగంతో దూసుకు వస్తున్న రకరకాల వాహనాలు ఆగిపోయాయి. కాని అతి దగ్గరగా వచ్చేసిన ఒక స్కూటర్ బాలెన్సు తప్పిపోయి, స్కూటర్‌తోపాటు మీద వ్యక్తి జంప్ చేస్తూ క్రింద పడిపోయాడు.

చుట్టూ వాహనాలు వాటితోపాటు తనకి సమీపంలోనే తనని రాచుకుంటూ పడిపోయిన స్కూటర్‌ని చూడగానే, ఆ బాలుడు కెవ్వున కేక వేస్తూ పడిపోయాడు స్పృహ కోల్పోతూ.

"రాజా..." అంటూ అన్నీ తప్పించుకొని భారతి పరుగు తీసింది అక్కడకు, రాజాను గుర్తించి.

మెడికల్ షాపులో నుంచి ఈ గలాటాకి బయటకు వచ్చారు రామం, లక్ష్మి. అందర్నీ తప్పించుకొని లోపలికి వెళ్ళిన రామం నిశ్చేష్టుడై, చేష్టలు దక్కి నిలబడిపోయాడు. అచేతనుడై పడివున్న రాజా మీదపడి ఏడిపిస్తోంది భారతి.

అనుమానంగా, కష్టంగా భర్త దగ్గరకు వచ్చిన లక్ష్మి దృశ్యం చూస్తూనే కెవ్వుమన్నది.

ఇంతలో ఎవరో అక్కడ దగ్గరగానే వున్న జనరల్ హాస్పటల్‌కు పరిగెత్తారు డాక్టరుకోసం. స్కూటర్ వాలాకి కూడా బాగా గాయాలు అయ్యాయి.

అసలు జరిగిన సంగతి... భారతిని చూస్తే చంపేస్తామని తల్లి, తండ్రి భయపెట్టడంతో విపరీతంగా భయపడిపోయి, భారతిని విడిచి వుండలేక రాజాకి జ్వరం ముంచుకు వచ్చింది. భారతినే కలవరిస్తూ స్పృహ లేకుండా పడివున్న రాజాను చూస్తే భయం వేసింది రామానికి, లక్ష్మికి. ఏదో ప్రైవేట్ "నర్సింగ్ హోమ్" కు తీసుకు వెళ్ళితే, డాక్టరు– పిల్లవాడు చాలా భయపడ్డాడని, మనసులో బాగా అలజడి పొందుతున్నాడని, ఉల్లాసాన్ని కలిగించాలని చెబుతూ ట్రీట్ చెయ్యసాగాడు.

కాస్త జ్వరం తగ్గిందని సంతోషపడిపోతూ ఆ రోజు తెల్సినవాళ్ళింటికి రాజాను తీసుకువచ్చి, అక్కడ మంచి వస్తూ మెడికల్ షాపులోకి వెళ్ళారు. కొన్ని మందులు కొనడానికి. ఇంతలో రాజా లోపలినుంచి భారతిని చూసాడు. పరుగున రోడ్డుమీదకు వచ్చేసాడు.

ఒక డాక్టరు వచ్చి రాజాను చెకప్‌చేసి – 'పరవాలేదు, జ్వరతీవ్రత వీక్‌నెస్‌లో వున్న కారణాన్న భయపడి స్పృహకోల్పోయాడు.' అని చెబుతూ సిరంజ్‌లోకి మందు ఎక్కించసాగాడు. అలా అన్ని విధాల సర్వ ప్రయత్నాలుచేసి రాజాకు స్పృహ తెప్పించాడు డాక్టర్. ఆ తరువాత స్కూటర్ వాలాను కష్టంమీద నయినా హాస్పటల్‌కు తీసుకు రావాలంటూ డాక్టర్ వెళ్ళిపోయాడు.


త్వరలో

## స్పందన

సీరియల్


భారతి భుజంమీద పడుకున్న రాజా మగతగా మూలగసాగాడు.

లక్ష్మి గబుక్కున రాజానుఇవ్వమంటూ చేయి సాచింది.

"ఆగండి!" ఖంగు మంది భారతి కంఠం. చుట్టూ వున్న వాళ్ళందరి వైపు పరిశీలనగా చూస్తూ చెప్పసాగినది–

"మీలో తల్లి తండ్రులు వున్నారు. కాబోయేవాళ్ళు వున్నారు. అందరికి నా విన్నపం ఒక్కటె. తిలకించండి. ఈ పసివాడు ఒక కోటీశ్వరుని కొడుకు. కాని వీడికి ముందే వీడి తల్లి ప్రేమను ముందుగ చూరకొన్న ముగ్గురు పెద్దవాళ్ళున్నారు. వీడి జననంతో వీడితల్లి బహిష్కారాలయింది. వీడికి దొరుకుతుందనుకొనే మాతృప్రేమను కొంతవరకే చవిచూసాడు. దానికి కారణం ఎవరు? తల్లి తండ్రుల బాధ్యత కాదా? ఇలా మన దేశంలో లక్షలాది మంది వున్నారు. ఇలాంటి బాలలే రేపు భవిష్యత్తులో ఖూనీకోరులు కావచ్చును, ఐంది పోట్లు అయినా కావచ్చు, మరింకేదయినా కావచ్చు.

తల్లులూ, తండ్రులూ మీకు నమస్కారం చేస్తున్నా! ఈ జీవితం ఓ రణరంగం. అటువంటి మహా సంగ్రామంలో మీ బిడ్డల్ని విడిచిపెట్టి పారిపోవద్దు. వాళ్ళ అన్ని సుశిక్షణలతో ఒకోమెట్టు పైకి ఎక్కుతోంటే పిల్లలుశత్రుసైన్యాల్ని ముట్టడించుకున్నట్టుగా ఒక్కొ దుర్గాన్ని దాటుకుంటూ ఆజేయులయితే, దేశం సుభిక్షం కాదా? వాళ్ళు మీ గర్భ సంజాతములని ఏ క్షణాన్నా మరిచిపోవద్దు. ఇదే నా ప్రార్థన."–పిచ్చి ఆవేశంతో అంటున్నది. "లక్ష్మిగారూ తీసుకోండి రాజాను" అంటూ లక్ష్మి చేతిలో రాజాను ఉంచింది భారతి.

"భారతీ!" రామం కంఠంలో ఆప్యాయం, అనురాగం చిందులేసాయి.

లక్ష్మి చేతిలో నుంచి రాజాను అందుకుని భారతి చేతికి అందిస్తూ అన్నాడు –

"భారతి! మా కళ్ళు తెరిపించావు. వీడిని నీకందిస్తున్నాను. తరవాత కొద్ది దినాలలో లిఖితపూర్వకమైన నా అనుమతి, లక్ష్మి అనుమతి పత్రాన్ని నీకిస్తాను" అని.

చేతులు సాచి వాడిని అందుకుని నవ్వింది. ఇంతలో రెండు బలిష్ఠమైన చేతులు... ఒకటి భారతి చేతిమీద, ఒకటి రాజా మీద పడ్డాయి. ఉలిక్కిపడుతూ చూసింది కనులెత్తి భారతి.

శరత్ నిండుగా నవ్వాడు. అతని కళ్ళలో ఆరాధన. "ఏమిటలా చూస్తున్నావ్? ఈ రాజాకు నీవు తల్లివయితే, నేను తండ్రిని అవ్వాను."

"పద వెళదాం" అంటూ తీసుకుపోబోయాడు.

"వస్తామండీ రామంగారూ" అని భారతి చేతినందుకుని ముందుకు నడకసాగించాడు.

విభ్రాంతిగా అటే చూస్తున్న లక్ష్మిని చూస్తూ...

"పద లక్ష్మి వెళదాం" అన్నాడు రామం ముందుకు నడుస్తూ.